# పదో తరగతి సాంఘిక శాస్త్రములో అత్యధిక మార్కులను సాధించడం ఎలా ?

- పదవ తరగతి సాంఘిక శాస్త్రము నందు పరీక్షకు హాజరు అయ్యే విద్యార్థులలో మూడు రకాల వారిని గుర్తించడం జరిగినది.
- మొదటి రకం వారు ఇంగ్లీషు, గణితం, సైన్సు వంటి ప్రధాన సబ్జెక్టులనందు అద్భుత ప్రతిభను కనబరచి, అత్యధిక మార్కుల సాధనకు సాంఘిక శాస్త్రం పెద్ద అవరోధంగా, బోరుగా భావిస్తూ ఉంటారు.
- రెండవ రకం వారు సాధారణ సామర్థ్యాలతో సాధారణ మార్కులతో ఉత్తీర్ణులవుతారు. వారితో పెద్దగా సమస్యలేదు.

- మూడవ రకం వారు కనీససామర్థ్యాలు లేక సాంఘిక శాస్త్రంతో పాటు మరి కొన్ని పరీక్షలలో ఫెయిలవుతూ వుంటారు.
- కాబట్టి 10 వ తరగతి సాంఘిక శాస్త్రంలో ప్రతిభ గల విద్యార్థులు అత్యధిక మార్కులు (10/10, గ్రేడు) సాధించడానికి, ఫెయిలయ్యే విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి ఈ సూచనలు ఉపయోగపడతాయి.

# ఎన్ని పేపర్లు, ఏ ఏ పాఠాలు

- పదవ తరగతి సాంఘిక శాస్త్రంలో పేపరు - 1, పేపరు - 2 అనే రెండు పేపర్లు ఉంటాయి. పేపరు -1 50 మార్కులకు, పేపరు - 2, 50 మార్కులకు వుంటుంది.
- పేపరు - 1 లో భూగోళశాస్త్రం, అర్థ శాస్త్రం నుండి ప్రశ్నలు అడుగుతారు. పాఠ్యపుస్తకంలో 1 నుండి 12 పాఠాలు ఇందుకు కేటాయించబడ్డాయి. భూగోళశాస్త్ర విభాగంలో పాఠ్యపుస్తకంలోని 1,4,5,6,7,8 పాఠాల నుండి ప్రశ్నలు వస్తాయి. అర్థశాస్త్ర విభాగంలో 2,3,9,10,11.12 పాఠాలనుండి ప్రశ్నలు అడుగుతారు.

- పేపరు - 2 లో చరిత్ర, పౌరశాస్త్రంనుండి ప్రశ్నలు అడుగుతారు. ఇందుకు పాఠ్యపుస్తకంలోని 13 నుండి 22 పాఠాలు కేటాయించబడ్డాయి. చరిత్ర విభాగంలో పాఠ్యపుస్తకంలోని 13,14,15,16,20 పాఠాల నుండి ప్రశ్నలు అడుగుతారు. పౌరశాస్త్ర విబాగంలో 17, 18, 19, 21, 22 పాఠాలనుండి ప్రశ్నలు అడుగుతారు.

# ప్రశ్నలను ఏ విధంగా అడుగుతారు ?

- విషయావగాహన
- పాఠ్యాంశాన్ని చదివి, అర్థం చేసుకొని వ్యాఖ్యానించటం
- సమాచార నైపుణ్యాలు
- సమకాలీన (సామాజిక/సాంఘిక) అంశాలపై ప్రతిస్పందన-ప్రశ్నించటం
- పఠనైపుణ్యాలు
- ప్రశంస/అభినందన- సున్నితత్వం

# విషయ అవగాహన పై ప్రశ్నలు.

1. **పాత ప్రశ్న:** హిమాలయాల ప్రాముఖ్యాన్ని వర్ణించండి ?

**కొత్తప్రశ్న :** హిమాలయాలు ప్రస్తుతం వున్న స్థానంలో లేకపోతే భారత ఉపఖండ శీతోష్ణస్థితులు ఎలా ఉండేవి ?

2. **పాత ప్రశ్న :** భారత ఆర్థిక వ్యవస్థలోని వృత్తి వ్యవస్థ నిర్మాణాన్ని వివరించండి.

**కొత్తప్రశ్న :** ఆర్థిక కార్యకలాపాలను ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా విభజించడం ఉపయోగకరమేనా ? ఎందుకో వివరించండి.

3. పాత ప్రశ్న : భారత ఆర్థిక వ్యవస్థలో సేవారంగం ప్రాముఖ్యతను వివరించండి.

కొత్తప్రశ్న : సేవారంగం ఇతర రంగాల కంటే ఎలా భిన్నమైనది? కొన్ని ఉదాహరణలతో వివరించండి.

4. పాత ప్రశ్న : భారతదేశంలో నీటి పారుదలను అభివృద్ధి పరచవలసిన అవసరం ఏమిటి?

కొత్త ప్రశ్న : ఉత్పత్తికి, ప్రత్యేకించి వ్యవసాయానికి అవసరమైన నీరు ఒక సహజవనరు. ఇప్పుడు నీటిని పొందటానికి, దీని వినియోగానికి ఎక్కువ పెట్టుబడి అవసరం అవుతుంది. ఈ వాక్యాలను వివరించండి.

5.పాతప్రశ్న : జర్మనీలో నాజీయిజం గురించి, హిట్లర్ ఉన్నతి గురించి వివరించండి.

కొత్తప్రశ్న: తీవ్ర మాంద్యంతో జర్మనీ ఎదుర్కొన్న సవాళ్ళు ఏమిటి ? నాజీపాలకులు, హిట్లర్ వాటిని ఎలా ఉపయోగించుకున్నారు ?

6.పాతప్రశ్న : భారత జాతీయ సైన్యం గురించి వ్రాయండి .

కొత్తప్రశ్న: భారత సైనికులు భారత జాతీయ సైన్యంలో ఎందుకు చేరారు? యుద్ధంలో ఓడిపోతే బ్రిటీష వాళ్ల చేతుల్లో చిక్కుతామన్న భయం భారతీయ సైనికులకు ఎందుకు లేకపోయింది ? బ్రిటీష వాళ్ళు వీరిని ఏమి చేసి ఉండేవాళ్ళు ?

7. పాతప్రశ్న : అల్ప ఉపాధి అనగానేమి ? అవి ఎన్ని రకాలు ? అవి ఏవి ?

కొత్తప్రశ్న : అల్ప ఉపాధి అంటే ఏమి అర్థం చేసుకున్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఒక్కొక్క ఉదాహరణతో వివరించండి.

8. పాతప్రశ్న: అవ్యవస్థీకృత రంగం అనగానేమి.

కొత్త ప్రశ్న : అవ్యవస్థీకృత రంగంలోని కార్మికులకు ఈ క్రింది అంశాలలో రక్షణ కావాలి. కూలి, భద్రత, వైద్యం : ఉదాహరణలతో వివరించండి.

# పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం పై ప్రశ్నలు

- ఫోర్డు మోటార్స్ వంటి బహుళ జాతి కంపెనీలు, భారతదేశంలో కర్మాగారాలను నెలకొల్పటం వల్ల భారతదేశం వంటి దేశాలు అందించే పెద్ద మార్కెట్టునే కాకుండా తక్కువ ఉత్పత్తి ఖర్చువల్ల కూడా లాభపడతాయి.

ఈ వాక్యంపైన నీ అభిప్రాయం ఏమిటి ?

- క్రింది పేరాను చదివి భారత అక్షరాస్యతా శాతం పైన మీ అభిప్రాయాన్ని తెలపండి.

సామాజిక, ఆర్థిక ప్రగతికి అక్షరాస్యత కీలకమైనది. భారత దేశానికి 1947లో స్వాతంత్ర్యం వచ్చినపుడు జనాభాలో 12 శాతమే అక్షరాస్యులు. 2001లో అది 64.84%, 2011 నాటికి అది 74.04% నికి పెరుగింది. అయితే 2011 జనాభా గణన ప్రకారం అక్షరాస్యతలో పురుషులకు (82.14%), స్త్రీలకు (65.46%) చాలా వ్యత్యాసం ఉందని వెల్లడవుతోంది.

# సహాచార

# నైపుణ్యాలపై ప్రశ్నలు

1. పాత ప్రశ్న : బృహుత్ మైదానాలలోని మూడు ప్రధాన నదీ వ్యవస్థలను పేర్కొనండి.

కొత్త ప్రశ్న : భారతదేశంలోని ప్రధాన నదీ వ్యవస్థలను వివరించడానికి క్రింది అంశాల ఆధారంగా ఒక పట్టిక తయారు చేయండి.

నది ప్రవహించే దిశ, అవి ఏ రాష్ట్రాలు లేదా దేశాల గుండా ప్రవహిస్తున్నాయి, ఆ ప్రాంత భౌగోళిక పరిస్థితులు.

2. క్రింది పట్టిక భారతదేశంలో 1972 - 73 లోనూ, తిరిగి 2009 - 2010 అంటే 37 ఏళ్ళ తర్వాత ఏ రంగంలో ఎంతమంది ఉపాధి పొందుతున్నారో తెలియజేస్తుంది.

| సంవత్సరం | వ్యవసాయం | పరిశ్రమ | సేవలు |
|---|---|---|---|
| 1972 - 73 | 74 % | 11 % | 15 % |
| 2009 - 10 | 53 % | 22 % | 25 % |

ఎ) పై పట్టిక ద్వారా మీరు గమనించిన ప్రధాన మార్పులు ఏమిటి ?

# సమకాలీన అంశాలపై ప్రతిస్పందన

# - ప్రశ్నించడం పై ప్రశ్నలు

1. పాత ప్రశ్న : మానవాభివృద్ధి సూచిక భావనను వివరింపుము ?

కొత్తప్రశ్న : మానవ అభివృద్ధిని కొలవడానికి మీ దృష్టిలో ఇంకా ఏ అంశాలను పరిగణలోనికి తీసుకోవాలి ?

2. పాతప్రశ్న: వర్సెల్స్ సంధి షరతులు ఏమిటి ?

కొత్త ప్రశ్న : 1919లో గెలిచిన దేశాలు జర్మనీ పట్ల అంత నిర్దాక్షిణంగా వ్యవహరించి వుండకపోతే రెండవ ప్రపంచయుద్ధం వచ్చి ఉండేదా ?

3. పాత ప్రశ్న : రెండవ ప్రపంచ యుద్ధానికి గల కారణాలు గురించి వివరించండి?

కొత్త ప్రశ్న : రెండు ప్రపంచ యుద్ధాల కారణాల మీద క్లుప్తంగా రాయండి: ప్రపంచంలో ఏదైనా దేశాలలో ఈ నాటికీ ఈ అంశాలు ఏమైనా ఉన్నాయా ? ఏరూపంలో ?

4. పాతప్రశ్న : 1935 భారత ప్రభుత్వ చట్టం గురించి రాయండి.

కొత్త ప్రశ్న : 1935 చట్టం ఇచ్చిన అధికారాలకు భారతీయులు బ్రిటీష ప్రభుత్వం పట్ల కృతజ్ఞతా భావం కలిగి ఉండాలా ?

- " గృహ అవసరాలకు 5% నీటిని ఉపయోగిస్తున్నారు. అయినా కానీ జనాభాలో ఎక్కువ మందికి నీళ్ళు అందడం లేదు" దీని గురించి చర్చించండి.
- మహిళలు వారి పుట్టింటితో సంబంధాలు పెట్టుకో కూడదా ? వాళ్ళకు ఆస్థులపై హక్కు వుండకూడదా ? భద్రత ఉండకూడదా ?
- నైకో, కోకోకోలా, పెప్సి, హొండా, నోకియా వంటి బహుళజాతి కంపెనీలు దాదాపుగా అమెరికా, జపాను లేదా ఐరోపా దేశాలకు చెందినవే. ఎందుకో ఊహించగలరా.

- ఇద్దరు వ్యక్తులు వాదించుకోవటం మీరు వింటున్నారు. ఒకరు ప్రపంచీకరణ మన దేశ అభివృద్ధిని కుంటుపరచిందని అంటున్నారు. మరొకరు భారతదేశం అభివృద్ధి చెందడానికి ప్రపంచీకరణ సహాయ పడుతుందని అంటున్నారు. ఈ వాదనలకు మీరు ఎలా స్పందిస్తారు.
- ఒక దేశం రెండవ దేశంతో దురహంకార పూరితంగా ప్రవర్తిస్తే రెండవ దేశం కూడా అదే విధంగా స్పందించాలా ? సమస్య పరిష్కారానికి ఇతర మార్గాలు ఏమున్నాయి ?

# పటనైపుణ్యాల పై ప్రశ్నలు

1. భారతదేశ పటాన్ని గీసి ఈ క్రింది వాటిని గుర్తించండి.

ఎ) తుంగభద్రానది పరీవాహక ప్రదేశం.

బి) గోదావరి నది ప్రవాహ మార్గం.

## 2. ఈ క్రింద ఇచ్చిన పటాన్ని పరిశీలించి జవాబులు వ్రాయండి.



ఎ) జపాన్ చే ఆక్రమించబడిన భారతేశం యొక్క పొరుగు దేశమేది.

బి) జపాన్ నియంత్రణలో అధికభాగం ఏ మహాసముద్రం భాగంగా వుంది.

సి) జపాన్ నియంత్రణలో ఉన్న చైనా ప్రాంతం ఏది ?

డి) చైనా మరియు జపాన్ మధ్యలో గల దేశమేది ?

# ప్రశంశ - సున్నితత్వం పై ప్రశ్నలు.

పాత ప్రశ్న : ఆహార భద్రత అంటే ఏమిటి ? దాని వల్ల కలిగే ప్రయోజనాలేవి ?

కొత్త ప్రశ్న: ఆహార భద్రత గురించి మీ ప్రాంత ప్రజలకు అవగాహన కలిగించడానికి ఒక కరపత్రం తయారు చేయాల్సి వచ్చినప్పుడు దానిలో నీవు ఏ ఏ అంశాలు పొందుపరుస్తావు.

# ఎలా చదవాలి ?

- పాఠం వినే సమయంలో ముఖ్యమైన పాయింట్స్‌ను నోట్సుగా రాసుకోవాలి. దీనినే రన్నింగ్ నోట్స్ అంటాం. దానికి హెడింగ్స్, సబ్ హెడింగ్స్ వుంటాయి. ఉదాహరణకు రెండవ ప్రపంచ యుద్ధానికి గల కారణాలేవి అనే ప్రశ్నకు

1. దురాక్రమణ పూర్వకమైన జాతీయ వాదం

2. కూటములు ఏర్పాటు

3. సిద్ధాంతపరమైన విభేదాలు

ఇలా రాసుకున్న దానిని పరీక్షల ముందు చూసుకుంటే సరిపోతుంది.

- తరగతి నుండి ఇంటికి వెళ్ళిన తర్వాత ఏ రోజు చెప్పిన పాఠం ఆ రోజే పాఠ్యపుస్తకంలో చదవాలి.

- నూతన పాఠ్యపుస్తకాలు అమలులోకి వచ్చినందున భావనల అవగాహనకు తప్పనిసరిగా పాఠ్యపుస్తకాన్ని చదివి అందులోని అంశాలను విశ్లేషించాలి.

- భూగోళశాస్త్రంలోని పాఠాల నుంచి వచ్చే ప్రశ్నలు దాదాపు డైరెక్టుగా ఉంటాయి. వాటికి వ్రాసే జవాబులు కూడా ఒకే విధంగా డైరెక్టుగా వ్రాసే వీలు వుంటుంది. కాబట్టి భూగోళశాస్త్ర పాఠాలలోని ప్రశ్నలకు తగిన జవాబులను సాధన చేయడం ద్వారా ఎక్కువ మార్కులు పొందవచ్చు.

- భూగోళ శాస్త్ర అంశాలు చదివేటప్పుడు భారతదేశ పటాలు, చరిత్రకు సంబంధించిన అంశాలు చదివేటప్పుడు ప్రపంచపటాలను దగ్గర పెట్టుకోవాలి. అలా చేయడం వలన భావనలు సులభంగా అవగాహన అవుతాయి.
- ప్రముఖ సంఘటనలను తేదీల వారీగా పట్టిక రూపంలో రాసి పెట్టుకుని వీలైనప్పుడల్లా చదవాలి.
- కష్టం అనుకున్న పాఠ్యాంశాలను వీలైనన్ని ఎక్కువసార్లు చదవాలి.

- రెండుమార్కులు, నాలుగు మార్కుల ప్రశ్నలపైన తరగతిలోని విద్యార్థులందరూ గ్రూపులుగా ఏర్పడి చర్చించుకోవాలి. ఇలా చేయడం వలన జవాబులను ఇతరుల కంటే భిన్నంగా రాసి ఎక్కువ మార్కులు పొందవచ్చు.
- పాఠశాలనందు నిర్వహించు నిర్మాణాత్మక (యూనిట్ పరీక్ష), సంగ్రహణాత్మక (సమ్మేటివ్) పరీక్షల ప్రశ్నలను, జవాబులను, చేసిన తప్పులను, ఒకసారి సరిచేసుకుంటే పబ్లిక్ పరీక్షలల్లో సమాధానాలను ఖచ్చితంగా రాయగలుగుతారు.

- పాఠ్యాంశాల నుండి ఎక్కువగా అబ్జెక్టివ్ ప్రశ్నలు రాబట్టాలంటే పాఠ్యాంశాన్ని కనీసం రెండు సార్లైనా చదవాలి. ఇలా చదువుతున్నప్పుడు ఆబ్జెక్టివ్ ప్రశ్న వచ్చే అవకాశం వున్న వాక్యాలను స్కెచ్‌పెన్‌తో అండర్‌లైన్ చేసుకోవాలి.

పరీక్షా హాలులో ఏటువంటి జాగ్రత్తలు పాటించాలి.

- ప్రశ్నాపత్రాన్ని తీసుకొన్న వెంటనే జవాబులు వ్రాయకుండా ప్రశ్నాపత్రాన్ని బాగా చదవాలి. జవాబులు బాగా తెలిసిన ప్రశ్నలను ఎంచుకోవాలి
- మార్జిన్ నందు ప్రశ్న నెంబరును స్పష్టంగా వేయాలి.
- జవాబులు వ్రాసేటప్పుడు మొదట ప్రశ్నను వ్రాయకుండా జవాబును మాత్రమే వ్రాయాలి..



- జవాబులను పాయింట్ల రూపములో వ్రాయాలి. పాయింట్లను కలగలిపి వ్రాయకుండా ఒకటి తరువాత ఒకటి వుండేలా చూసుకోవాలి.
- తూకాన్ని బట్టి మార్కులు వేయరనే విషయాన్ని గమనించాలి. నీవు వ్రాసింది అంతా చదివేటంత సమయం పేపరు దిద్దే టీచరుకు లేక పోవచ్చు. పేజీలు అలా తిప్పతూ పోతున్నా నీవెంత బాగా వ్రాశావో అర్థం కావాలి. అర్థం అయితే మార్కులు బాగా వస్తాయి

- సమాధానం వ్రాసేటప్పుడు పదాలను విడి విడిగా వ్రాస్తూ సబ్ హెడ్డింగులకు, ముఖ్యమైన పాయింట్లకు స్కెచ్ పెన్ ఉపయోగిస్తే ఎగ్జామినర్‌కు మీరు వ్రాసిన సమాధానం స్పష్టంగా అర్థమవుతుంది.
- సమాధానంలోని అక్షరాల సైజుకంటే హెడ్డింగ్ అక్షరాల సైజు కొద్దిగా పెద్దగా వుండాలి.
- బాగా తెలిసిన సందర్భంలోనే సంవత్సరాలు, తేదీలు వ్రాయాలి.


3

వియత్నాం యుద్ధం:–

1. 1965 నుంచి మరి కాలంలో వియత్నాం యుద్ధంలో 34,00,000 అమెరికా సైనికులు పాల్గొన్నారు.
2. ఈ యుద్ధ కాలంలో మొత్తం 47,244 మంది సైనికులు చనిపోయారు.
3. మంది గాయపడ్డారు.

- బాగా వచ్చిన ప్రశ్నకు జవాబును అవసరానికి మించి నిమిషాలకొద్ది వ్రాయవద్దు. అలా చేస్తే మిగిలిన ప్రశ్నలకు జవాబులు వ్రాయడానికి సమయం సరిపోదు.
- ఏ ప్రశ్నకు ఎంత సమయం కేటాయించాలో ముందుగానే నిరణయించుకొని చివర 5 నిమిషాలు వ్రాసిన జవాబులను సరిచూచుకోవడానికి మిగిల్చుకోవాలి.
- జవాబులు వ్రాసేటప్పుడు సంవత్సరాలు, బిరుదులు, ప్రదేశాలు, మొదలగునవి జ్ఞప్తికి లేనప్పుడు కొంచం స్పేస్ వదిలి తరువాత వ్రాస్తామని అనుకోకూడదు. ఎందుకంటే చివరన దాని గురించి మరిచిపోయే ప్రమాదము వుంది.

- ప్రశ్న అడిగిన విదానాన్ని అర్థం చేసుకోవాలి. అంటే మీ సొంత అభిప్రాయాన్ని వ్యక్తం చేయమని అడిగారా లేక మీ పరిసరాలనుండి ఉదాహరణ తీసుకొని వివరించమన్నారా అనే విషయాన్ని తెలుసుకొని తగిన విధంగా జవాబు వ్రాయాలి.
- పరీక్షా హాలులో ప్రశ్నలను ఎంచుకొనేటప్పుడు మార్కులకు అనుగుణంగా ఆ ప్రశ్నయొక్క సమాదానం ఉందా లేదా అనే విషయాన్ని గమనించాలి. ఎక్కువ సమాధానం వున్న ప్రశ్నలను నాలుగు మార్కులకు ఎంచుకొంటే మంచిది.

- ప్రతి పేజీలో దాదాపు 18 నుంది 20 లైన్లు వుండేలా జాగ్రత్త తీసుకోవాలి.
- రెండు మార్కుల ప్రశ్నకు జవాబులు వ్రాయడమెలా? అనే ప్రశ్న ప్రతి విద్యార్థికీ తలెత్తుతూ వుంటుంది.
- దానికి కనీసం నాలుగు నుండి ఆరు పాయింట్లు సమాదానం వ్రాయాలి.
- ఒక్క మార్కు ప్రశ్నలకు 1 లేదా 2 వాక్యాలల్లో సమాదానం వ్రాస్తే సరిపోతుంది.

- నాలుగు మార్కుల ప్రశ్నలకు సమాదానం వ్రాసేటప్పుడు జవాబు విస తంగా వ్రాయవలసి వుంటుంది. జవాబును హెడ్డింగ్, సబ్ హెడ్డింగ్ రూపంలో వ్రాయాలి. సబ్ హెడ్డింగ్ లేని పక్షంలో కనీసం 10 పాయింట్లు సమాదానం వ్రాసే విధంగా వుంటే ఎక్కువ మార్కులు పొందవచ్చు.
- సమకాలీన సంఘటనలను, సమస్యలను వివరించేటప్పుడు వార్తా పత్రికల క్లిప్పింగ్‌లలోని సమాచారాన్ని పొందుపరచాలి.

- ప్రశ్నా పత్రం ఒక వేల కష్టంగా వుండి ఒకటి లేక రెండు తెలీని ప్రశ్నలు వచ్చినా వాటిని పూర్తిగా వదిలిపెట్టకుండా కొంత వరకు తెలిసిన సమాదానము వ్రాసి కొన్ని మార్కులైనా స్కోరు చేయుడానికి ప్రయత్నించాలి.
- ప్రశ్నాపత్రంలో ముందుగా వ్రాయవలసిన ప్రశ్నలకు జవాబులు వ్రాసిన తరువాతే అదనపు ప్రశ్నలకు సమాదానం వ్రాయాలి.

- బిట్ పేపరు నందు కొట్లు, దిద్దులు వుండకుండా జాగ్రత్త పడాలి.
- మీరు వ్రాసిన సమాదానం తప్పు అయితే దానిపై x గుర్తుతో కొట్టివేసి వ్రాంగ్ అని వ్రాయాలి.
- చెత్త వ్రాతలు, సినిమా స్టోరీలు , కష్టాలు, పాస్ చేయుమని ప్రార్ధనలు చేయరాదు.
- పరీక్షకు ఇచ్చిన సమయం కంటే ముందుగా బయటకు రావద్దు.